వినాయకా..వీడ్కోలిక



జైపూర్: క్రేన్‌తో గణపయ్యను నిమజ్జనం చేస్తూ..

తొమ్మిది రోజుల పాటు పూజలందుకున్న గణపయ్య.. వీడ్కోలంటూ గంగమ్మ ఒడికి చేరాడు. అంతకు ముందు మండపాల వద్ద గణనాథుడికి భక్తులు శుక్రవారం పూజలు చేశారు. ముస్తాబు చేసిన వాహనాల్లో విగ్రహాలను పెట్టి నిమజ్జనానికి తరలించారు. కనుల పండువగా సాగిన శోభాయాత్రలో కోలాటాలు, డప్పుచప్పుళ్లకు యువతీ, యువకులు నృత్యాలు చేశారు. రామకృష్ణాపూర్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో రాజీవ్‌చౌక్‌లో ప్రత్యేక వేదిక ఏర్పాటు చేసి గణనాథుడి వాహనాలన్నీ కూడా మంచిర్యాల గోదావరికి తరలివెళ్లాయి. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్, మందమర్రి సీఐ శశిధర్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రాజు, పట్టణ ఎస్సై రాజశేఖర్, రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు. చెన్నూర్‌లో రెండోరోజు శోభాయాత్ర శుక్రవారం ఉదయం 11 గంటల వరకు కొనసాగింది. పెద్ద గణేశ్ విగ్రహాలను క్రేన్‌తో పెద్ద చెరువులో నిమజ్జనం చేశారు. మంచిర్యాల డీసీపీ భాస్కర్, జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు నిమజ్జన ప్రాంతాన్ని సందర్శించారు. చెన్నూర్ సీఐ దేవేందర్ రావు ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. భీమారంలో రాగి చెట్టువద్ద 50 ఏళ్ల నుంచి ఏర్పాటు చేస్తున్న సాయిరాం గణేశుడి ప్రతిమను కొత్త చెరువులో క్రేన్‌తో నిమజ్జనం చేశారు. – సాక్షి నెట్‌వర్క్



జైపూర్: బొజ్జ గణపయ్యతో చిన్నారులు


మందమర్రిలో..


లక్సెట్టిపేటలోని గాంధీనగర్‌లో..


ఆర్‌కేపీలో శోభాయాత్ర


తాండూర్ మండలం మాదారం టౌన్‌షిప్‌లో


జన్నారం: శోభాయాత్రగా వెళ్తున్న విగ్రహాలు


ఆర్‌కేపీలో నిమజ్జన వేడుకల్లో నృత్యాలు


భీమారంలోని సాయిరాం యూత్ గణేశుడి శోభాయాత్ర


చెన్నూర్‌లో శోభాయాత్ర


మంచిర్యాలలోని సన్‌సిటీకాలనీలో..


చెన్నూర్ పెద్ద చెరువులో..


బెల్లంపల్లి: నిమజ్జనానికి తీసుకువెళ్తూ..


నస్పూర్‌లో చిన్న గణపయ్యలతో చిన్నారులు


నెన్నెలలో మంగళహారతులతో వినాయకుడిని ఊరేగిస్తున్న మహిళలు

గణనాథుడికి ప్రత్యేక పూజలు


పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు

మంచిర్యాలటౌన్/పాతమంచిర్యాల/వేమనపల్లి/లక్సెట్టిపేట: జిల్లా కేంద్రంలోని హైటెక్‌సిటీ కాలనీలో హరిహర క్షేత్ర దేవాలయంలో ఏర్పాటు చేసిన గణనాథునికి మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు శుక్రవారం పూజలు చేశారు. 300లకు పైగా మహిళలతో కుంకుమ పూజ కార్యక్రమాన్ని నిర్వహించిన అనంతరం అన్నదానం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యేను హైటెక్‌సిటీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సన్మానించారు. హనుమాన్ సాయి ఆలయ ఆవరణలో మహాగణపతి వానర సేనా యూత్ సభ్యుల ఆధ్వర్యంలో జరిగిన కుంకుమ పూజల్లో మహిళలు పాల్గొన్నారు. అధ్యక్షుడు పాంచాల నవీన్, 55వ డివిజన్ కాంగ్రెస్ మాజీ కౌన్సిలర్ సత్యమ్మ, గుండోజు రమేశ్, యూత్ సభ్యులు పాల్గొన్నారు. వేమనపల్లిలోని విశ్వేశ్వరాలయం వద్ద కుంకుమ పూజలు, దీపాలతో మొక్కులు చెల్లించుకున్నారు. లక్సెట్టిపేటలోని ఆంధ్రాకాలనీలో గణేశ్ మండపాన్ని డీసీపీ భాస్కర్ పరిశీలించారు. అనంతరం నిర్వాహకులు ఆయన్ను సన్మానించారు. సీఐ రమణామూర్తి, ఎస్సై గోపతి సురేష్ ఉన్నారు.


కుంకుమ పూజలో మహిళలు

క్లుప్తంగా

సెక్షన్ అధికారిగా పదోన్నతి


బోజనాయక్

జన్నారం: జన్నారం అటవీ డివిజన్ అలీనగర్ బీట్ అధికారిగా పని చేస్తున్న భుక్య బోజనాయక్‌కు సెక్షన్ అధికారిగా పదోన్నతి లభించింది. ఈమేరకు సీసీఎఫ్ ప్రభాకర్ ఉత్తర్వులు జారీ చేశారు. అదేవిధంగా చింతగూడ సెక్షన్ అధికారిగా ఆయన్ను నియమిస్తూ బదిలీ చేశారు.

రోగులకు పండ్ల పంపిణీ


పండ్లు పంపిణీ చేస్తున్న నాయకులు

బెల్లంపల్లి: బెల్లంపల్లిలో మహమ్మద్ ప్రవక్త జయంతిని కాంగ్రెస్ అనుబంధ మైనార్టీ ముస్లిం నాయకుల ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రోగులు, కాంటా చౌరస్తా బజార్ ఏరియా ప్రాంతంలో పేదలు, దినసరి కూలీలకు పండ్లు పంపిణీ చేశారు. ఏసీపీ రవికుమార్ కార్యక్రమానికి హాజరై అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించారు. కాంగ్రెస్, మైనార్టీ ముస్లిం నాయకులు ఏం.సూరిబాబు, గెల్లి జయరామ్, మల్లేశ్, రోడ్డ శ్యామ్, అన్వర్ ఖాన్, ఓజీయార్, అంజాద్, వాజిద్, జాఫర్, అఫ్జల్ తదితరులు పాల్గొన్నారు.

చెన్నూర్: మహమ్మద్ ప్రవక్త మిలాద్–ఉన్–నబీ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ మహ్మద్ సుల్తాన్ అమ్మద్ స్మారకార్థంగా కుమారుడు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మహ్మద్ జుల్ఫికర్ అమ్మద్ శుక్రవారం చెన్నూర్ ఎస్బీఐ పక్కన తన నివాసం ఎదుట నిత్యాన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రతీరోజు మధ్యాహ్నం అన్నదానం చేస్తామన్నారు. నిరంతరం కొనసాగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

ఉచిత కంటి ఆపరేషన్లు

చెన్నూర్: పట్టణంలో బండారి రాజేశ్వరి ట్రస్ట్ ఆధ్వర్యంలో మండలానికి చెందిన పది మంది నిరుపేదలకు ఉచిత కంటి శస్త్రచికిత్స చేసినట్లు వ్యవస్థాపకుడు డాక్టర్ బండారి లక్ష్మణ్ తెలిపారు. ట్రస్ట్ ద్వారా ఇప్పటివరకు 100కు పైగా ఉచిత కంటి ఆపరేషన్లు నిర్వహించామన్నారు. వైద్యనిపుణులు అభిషేక్ చిందం, సిబ్బంది పాల్గొన్నారు.

సన్మానం

తాండూర్: బోయపల్లిలో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా పదవీ విరమణ చెందిన ఉపాధ్యాయులు మాసాడి శ్రీరాములు–శ్రీదేవి దంపతులను పూర్వ విద్యార్థులు, గ్రామస్తులు సన్మానించారు. ఆంజనేయస్వామి ఆలయ చైర్మన్ తిరుపతి, ఎస్సై కిరణ్‌కుమార్ తదితరులు ఉన్నారు.

ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం


సన్మానిస్తున్న కాలనీవాసులు


సన్మానిస్తున్న కుమురంభీం సేవా సమితి సభ్యులు


సన్మానిస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

మంచిర్యాలటౌన్: ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలో పలు చోట్ల ప్రభుత్వ ఉపాధ్యాయులను శుక్రవారం ఘనంగా సన్మానించారు. జన్మభూమినగర్ కాలనీలో సాయిరాం గణేశ్ మండలి ఆధ్వర్యంలో దాతలు తొగరు సుధాకర్, సునీత దంపతులు, తొగరి సుదామ్షలు 40 మంది ఉపాధ్యాయులను సన్మానించారు. డీఈవో ఎస్.యాదయ్య, డీసీబీ సెక్రటరీ పి.మహేశ్వర్‌రెడ్డి, జిల్లా సెక్టోరియల్ ఆఫీసర్ చౌదరి, కాలనీ అధ్యక్షుడు మన్మధరెడ్డి, ప్రధాన కార్యదర్శి పి.విజయ్‌కుమార్, ట్రెజరర్ దుర్గాప్రసాద్, జగదీశ్వర్‌రెడ్డి, మహేందర్‌రావు, ఉపాధ్యాయ సంఘ నాయకులు వేణుగోపాల్, రాజమౌళి, సాంబయ్య, నాగిరెడ్డి మల్లారెడ్డి పాల్గొన్నారు.

- కొమురంభీం సేవా సమితి ఆధ్వర్యంలో జెడ్పీ బాలుర పాఠశాల మైదానంలో నల్ల కోటమ్మ లక్ష్మయ్య మెమోరియల్ ట్రస్టు సహకారంతో 22 మంది టీచర్లను సన్మానించి, పండ్లు పంపిణీ చేశారు. డైరెక్టర్ చిలువేరు పున్నం, సింగిల్ విండో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటేశ్, వాకర్ క్లబ్ అధ్యక్షుడు గట్టయ్య, కార్యదర్శి మార్కండేయ, దాతలు నల్ల శంకర్, పల్లె భూమేశ్, శ్రీనివాస్, జయప్రకాశ్, మహ్మద్ గౌస్‌ఉద్దీన్, వీరస్వామి పాల్గొన్నారు.
- విద్యానగర్ బాల గణేశ్ మండలిలో బీజేపీ నాయకుడు తుల మధుసూదన్‌రావు ఆధ్వర్యంలో 15 మంది టీచర్లను సన్మానించారు. నాయకులు మున్నారాజ్ సిసోడియా, శ్రీనివాస్, ప్రసన్న లక్ష్మీ, రమా రామాచారి, సరళదేవి, వాసంతి, గీత రమేశ్, శ్రీనివాస్, సత్యం పాల్గొన్నారు.

చెన్నూర్: పట్టణంలో లైన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయులు ఏ. స్వర్ణలత, సీహెచ్ శారద, సునీత, నజీబ్‌లను సన్మానించారు. అధ్యక్షుడు జాడి తిరుపతి, సభ్యులు శ్రీనివాస్, నిమ్మల సాగర్, ప్రకాశ్, ఉపాధ్యాయులు మధు, సతీశ్ ఉన్నారు. అదేవిధంగా స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉత్తమ ఉపాధ్యాయులను ఎంఈవో మహావాది దత్తకుమార్ సన్మానించారు. హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మంచిర్యాలఅర్బన్: స్థానిక ఎస్సీ కళాశాల బాలికల వసతిగృహంలో ఎస్సీ డీడీ దుర్గాప్రసాద్ శుక్రవారం సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వసతిగృహ సంక్షమాధికారి చందన, ఉపాధ్యాయినులు పాల్గొన్నారు.

పాతమంచిర్యాల: మంచిర్యాలలోని సంజీవని పాజిటివ్ హోమియో ఆసుపత్రిలో లయన్స్‌క్లబ్ గోల్డెన్ జూబ్లీ ఆధ్వర్యంలో వివిధ ప్రభుత్వ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు డాక్టర్ కె.కిరణ్ కుమార్ మాట్లాడుతూ సమాజంలో గురువుల ప్రాముఖ్యతను దైవంతో పోలుస్తూ వివరించారు. ప్రధాన కార్యదర్శి శివప్రసాద్, కోశాధికారి నరేశ్, రాకేశ్‌రెడ్డి, సంతోష్, శ్రీధర్‌రావు, లత, వెంకటేశ్వర్లు, సృజన, మయూఖ, ప్రజ్ఞాన్, హెచ్‌ఎంలు బి.రమేశ్, పద్మావతి, శేఖర్, ఉపాధ్యాయులు నాగ వెంకట శ్రీవాణి, అనురాధ, బి.భాగ్యలక్ష్మి, శ్రీదాసి సతీశ్ ఉన్నారు.

లక్సెట్టిపేట: కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో స్థానిక ఐబీ ఆవరణలో ఉపాధ్యాయులను సన్మానించారు. పట్టణ అధ్యక్షుడు ఎండీ ఆరీఫ్, జిల్లా ఉపాధ్యక్షులు చింత అశోక్, సువర్ణ, రాజమౌళి, అమీర్, దేవా, సుగుణాకర్, జావిద్ పాల్గొన్నారు.

తాండూర్: తాండూర్ తెలంగాణ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వ ఉపాధ్యాయులను సన్మానించారు. మండల అధ్యక్షుడు దేవరకొండ రాజయ్య, కార్యదర్శి బాలప్రసాద్, కోశాధికారి సంతోష్, ఉపాధ్యక్షులు ఉమ్రావు సింగ్, మద్దికుంట రామచందర్, నాయకులు సిరంగి శంకర్, బాపురెడ్డి పాల్గొన్నారు.

కాసిపేట: దేవాపూర్ డీఏవీ పాఠశాలలో శుక్రవారం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులను సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. అనంతరం జర్నలిస్టులను సన్మానించారు. మైక్రో క్యాబినేట్ పీఏస్టీ ఫోరం చైర్‌పర్సన్ గొంది వెంకటరమణ, ఎంఈవో వెంకటేశ్వరస్వామి, లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, కార్యదర్శి సాయికుమార్, కోశాధికారి నిఖిల్ రెడ్డి, రాజు, ప్రసాద్, మాజీ సర్పంచ్ విజయలక్ష్మి, కుష్బూ దేవి, సునీతదేవి ఉన్నారు.

భీమిని: కన్నెపల్లి కేజీబీవీ పాఠశాలలో టీచర్లను సన్మానించారు. విద్యార్థులు ఉపాధ్యాయులై పాఠాలు బోధించారు. అనంతరం కేజీబీవీలో ప్రతిష్ఠించిన గణపతిని ఆట పాటలతో నృత్యాలు చేస్తూ స్థానిక వాగులో నిమజ్జనం చేశారు.

ప్రధాని చిత్రపటానికి క్షీరాభిషేకం


మంచిర్యాలలో క్షీరాభిషేకం చేస్తున్న బీజేపీ నేతలు


మందమర్రిలో..


కిష్టంపేటలో..

మంచిర్యాలటౌన్/మందమర్రిరూరల్/చెన్నూర్‌రూరల్/తాండూర్: పేద, మధ్యతరగతి ప్రజలకు లబ్ధి చేకూరేలా జీఎస్టీ స్లాబ్‌ల తగ్గింపుపై కేంద్రం సంస్కరణలు తీసుకువచ్చిందని బీజేపీ నాయకులు తెలిపారు. మంచిర్యాల, మందమర్రి, తాండూర్, చెన్నూర్ మండలం కిష్టంపేటలో శుక్రవారం దేశ ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్‌గౌడ్, రాష్ట్ర నాయకులు రఘునాథ్ వెరబెల్లి, పట్టి వెంకటకృష్ణ, కోడి రమేశ్, అక్కల రమేశ్, జోగుల శ్రీదేవి, కమలాకర్‌రావు, వెంకటేశ్వర్ రావు, కృష్ణమూర్తి, రాజ్‌కుమార్, శ్రీశైలం, చక్రవర్తి పాల్గొన్నారు.

- మందమర్రిలో పట్టణ అధ్యక్షుడు సప్పిడి నరేశ్, నాయకులు దీక్షితులు, రాజేందర్, శ్రీనివాస్, సత్యం బాబు, రాములు, నర్సింగ్, తదితరులు ఉన్నారు.
- కిష్టంపేటలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్‌గౌడ్, నాయకులు రాజశేఖర్‌గౌడ్, రాపర్తి వెంకన్న, శివకృష్ణ, తోట తిరుపతి, బొమ్మ మల్లారెడ్డి, పోలు నరేశ్, సమ్మయ్య, నరసింహులు, నారాయణ, రాజేష్ పాల్గొన్నారు.
- తాండూర్‌లో బీజేపీ జిల్లా కార్యదర్శి రామగొని మహీధర్‌గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి చిలుముల శ్రీకృష్ణదేవరాయులు, మండల ప్రధాన కార్యదర్శి పుట్ట కుమార్, నాయకులు చిలువేరు శేషగిరి, పులుగం తిరుపతి, సిద్ధం మల్లేశ్ పాల్గొన్నారు.

వాలీబాల్ విజేతగా ఆదిలాబాద్

వేమనపల్లి: మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు వేణుమాదవ్ సహకారంతో వేమన యూత్ గణే ఉఏ మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్ విజేతగా ఆదిలాబాద్ జట్టు నిలిచింది. ద్వితీయ స్థానంలో వేమనపల్లి జట్టు నిలువగా విజేతలకు ప్రథమ బహుమతి రూ.10 వేలు, షీల్డ్, ద్వితీయ బహుమతి రూ.5 వేలను సింగిల్ విండో చైర్మన్ కుబిడె వెంకటేశ్ అందజేశారు. మాజీ సర్పంచ్ కొండగొర్ల బాపు, నాయకులు సంతోష్, రమేశ్, శ్రీకాంత్, పోశెట్టి తదితరులు పాల్గొన్నారు.

'జాగిలం హంటర్'పై అవగాహన


అవగాహన కల్పిస్తున్న, అటవీ అధికారులు

లక్సెట్టిపేట: మండలంలోని జెండావెంకటా పూర్ పంచాయతీ పరిధి నాయకపుగూడలో ప్రజలకు శుక్రవారం జాగిలం హంటర్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అటవీ అధికారులు మాట్లాడుతూ రిజర్వు ఫారెస్టులో చెట్లు నరకడం, అటవీ జంతువులను వేటాడే స్మగ్లర్లు, వేటగాళ్లను పట్టుకునే హంటర్ గురించి వివరించారు. ఇటీవల చండీగఢ్‌లో శిక్షణ పొందిన అధికారులు ప్రజలకు చట్టాల గురించి తెలియజేశారు. అటవీ అధికారులు, డాగ్ స్క్వాడ్ సిబ్బంది పాల్గొన్నారు.

■ బొగ్గుబాయి వార్తలు

కార్మిక హక్కుల సారథి కొమురయ్య


శ్రీరాంపూర్: నివాళులర్పిస్తున్న నాయకులు

శ్రీరాంపూర్/బెల్లంపల్లి: కార్మికుల హక్కుల సారథి కామ్రేడ్ మనుబోతుల కొమురయ్య అని గుర్తింపు సంఘం ఏఐటీయూసీ నాయకుల కొనియాడారు. శుక్రవారం ఆయన 29వ వర్ధంతిని సీసీసీ కార్నర్‌లోని నర్సయ్య భవన్‌లో ఘనంగా నిర్వహించారు. యూనియన్ డిప్యూటీ ప్రధాన కార్యదర్శులు కె.వీరభద్రయ్య, ముస్కె సమ్మయ్యలు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన ఆధ్వర్యంలో కార్మికులు అనేక హక్కులు సాధించుకున్నారన్నారు. 44 ఏళ్లు యూనియన్ ప్రధాన కార్యదర్శిగా పనిచేశారన్నారు. యూనియన్ బ్రాంచి కార్యదర్శి షేక్ బాజీసైదా, నాయకులు బద్రి బుచ్చయ్య, అద్దు శ్రీనివాస్, అఫ్రోజ్‌ఖాన్, మోతె లచ్చన్న, దాడి రాజయ్య, మారుపెల్లి సారయ్య, ఆకుల లక్ష్మణ్, సదానందం పాల్గొన్నారు.

బెల్లంపల్లి: సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో శాంతిగనిపై కొమురయ్య చిత్రపటానికి పూలమాలవేసి కార్మిక నాయకులు విప్లవ జోహార్లు అర్పించారు. కార్మికుల గుండెల్లో చిరస్థాయిగా ముద్రవేసుకున్న పోరాటయోధుడు కొమురయ్య అని కొనియాడారు. బెల్లంపల్లి, గోలేటి బ్రాంచీల ఏఐటీయూసీ ఇన్‌చార్జి చిప్ప నరసయ్య, గని వర్క్ ఇన్‌స్పెక్టర్లు రాజలింగు, మిట్టపల్లి రమేశ్, రవి తదితరులు పాల్గొన్నారు.

మందమర్రిరూరల్/కాసిపేట: మందమర్రి ఏరియాలోని గనులు, డిపార్ట్‌మెంట్ల వద్ద కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఏఐటీయూసీ బ్రాంచి కార్యదర్శి సత్యనారాయణ, యూనియన్ ఏరియా ఉపాధ్యక్షుడు నాయకులు సుదర్శన్ గనుల ఫిట్ కార్యదర్శులు, నాయకులు ఉన్నారు.

- కాసిపేట 1, 2 గనులపై ఏఐటీయూసీ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఏఐటీయూసీ బెల్లంపల్లి బ్రాంచి కార్యదర్శి దాగం మల్లేశ్, నాయకులు నర్సయ్య, కృష్ణమాచారి, సాగర్, రత్నం రాయలింగు, పిట్ కార్యదర్శి మినుగు లక్ష్మీనారాయణ, నాగేశ్వరరావు, రాజేందర్, పార్వతి సురేశ్, రంజిత్ కుమార్, సంతోష్ పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

బెల్లంపల్లి: ఏళ్లుగా పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయాలని ఐఎఫ్‌టీయూ శ్రేణులు డిమాండ్ చేశారు. శుక్రవారం బెల్లంపల్లిలోని సింగరేణి సివిల్ విభాగం కార్యాలయ ఆవరణలో ఈనెల 7న హైదరాబాద్‌లో జరగనున్న కాంట్రాక్టు కార్మికుల రాష్ట్ర సదస్సు వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంట్రాక్ట్ కార్మికులు శ్రమదోపిడీకి గురవుతున్నారని అన్నారు. వీరికి కనీస సౌకర్యాలు శ్రమకు తగిన వేతనం దక్కడం లేదన్నారు. ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ విభాగాల్లో పనిచేస్తున్న ప్రతీ కార్మికుడిని రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన్ భవన్‌లో జరిగే రాష్ట్ర సదస్సుకు కాంటాక్ట్ కార్మికులు అధికసంఖ్యలో హాజరుకావాలని కోరారు. ఐఎఫ్‌టీయూ శ్రేణులు సురేష్, వెంకటి, లచ్చక్క, అరుణ్, రాజు, వరుణ్, రాజేష్, కృష్ణవేణి, రెడ్డి చరణ్ తదితరులు పాల్గొన్నారు.

దసరా సెలవు మార్చాలి

శ్రీరాంపూర్: అక్టోబర్ 2 సింగరేణి ఇచ్చే దసరా సెలవు మార్చాలని హెచ్‌ఎంఎస్ సింగరేణి విభాగం అధ్యక్షుడు తిప్పారపు సారయ్య, బ్రాంచి ఉపాధ్యక్షుడు అనిల్‌రెడ్డి, కార్యదర్శి పానగంటి అశోక్ ఓ ప్రకటనలో యజమాన్యాన్ని డిమాండ్ చేశారు. గాంధీ జయంతి, దసరా ఒకే రోజు సెలవు రావడం వల్ల కార్మికులు ఒక పీహెచ్‌డీ నష్టపోతున్నారని తెలిపారు. కార్మికులకు అనుకూలంగా ఉండేలా మరో రోజు దసరా సెలవు ఇవ్వాలని కోరారు.

రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించాలి

కాసిపేట: ఉద్యోగులు, కార్మికులు రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించాలని మందమర్రి ఏరియా జీఎం రాధాకృష్ణ పేర్కొన్నారు. బాధ్యతలు స్వీకరించి మొదటిసారి శుక్రవారం కాసిపేట గనిని ఆయన సందర్శించారు. గ్రూప్ ఏజెంటు రాంబాబు, గని మేనేజర్ సతీశ్, ఏఐటీయూసీ బెల్లంపల్లి బ్రాంచి కార్యదర్శి దాగం మల్లేశ్, ఏరియా ఇంజినీర్ రాంప్రసాద్, సంక్షేమాధికారి జీశాన్, బన్న లక్ష్మణ్‌దాస్ ఉన్నారు.